ఓట్లు మావే.. గెలుపు మనదే..!

చేవెళ్ల ఎన్నికలో బీసీల నినాదం ఇదేనంటున్న బీసీ సంఘాలు
వెనుకబడిన వర్గంగా ముద్రను చెరిపేసుకుందామని పిలుపునిస్తున్న నేతలు

బీసీలు చైతన్యం చాటే సమయం ఆసన్నమైందని బీసీ సంఘాలు పేర్కొంటున్నాయి. ఓట్లు మావే.. గెలుపు మనదే.. నినాదంతో చేవెళ్ల లోక్‌సభ ఎన్నికల్లో ముందుకు సాగుదామని నేతలు పిలుపునిస్తున్నారు. వెనుకబడిన వర్గంగా ముద్ర వేసుకుని రాజకీయంగా వెనుకబడిపోవద్దని సూచిస్తున్నారు. రాజ్యాధికారం ఉంటేనే సబ్బండ వర్గాల ఆశలు, ఆశయాలు నెరవేరుతాయని వారు వివరిస్తున్నారు. కాంగ్రెస్ పాలనలో బీసీలకు ఎదురైన కష్టాలు, నష్టాలను కండ్లారా జూశామని.. బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలబడాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు. కాసాని జ్ఞానేశ్వర్‌ను పార్టీలకతీతంగా ఓట్లు వేసి గెలిపించుకుందామని చెబుతున్నారు. బీసీల శక్తి, చైతన్యం అంటే ఎట్లుంటదో రుజువు చేసేందుకు 'కాసాని' రూపంలో వచ్చిన అవకాశాన్ని బీసీలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు.

- రంగారెడ్డి, మే 2(నమస్తే తెలంగాణ)

బీసీలను ఏకం చేసిన నాయకుడు కాసాని

రాష్ట్రంలో 96 కులాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి వారి సమస్యలపై పోరాటం చేసిన ఘనత కాసాని జ్ఞానేశ్వర్‌కు దక్కుతుంది. అలాంటి నాయకుడిని గుర్తించిన కేసీఆర్ ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించడం గొప్ప పరిణామం. బీసీల సమస్యలు పరిష్కారం కావాలంటే కాసాని ఎంపీగా గెలవాల్సిందే. బీసీ అభ్యర్థికి మద్దతుగా నిలుస్తాం.

– ప్రమోద్, బిల్‌కల్, మర్పల్లి

బీసీలపై అభిమానాన్ని చాటుకున్న కేసీఆర్

బడుగు బలహీన వర్గాలను అణగదొక్కేందుకు కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాల్సిన అవసరం ఉన్నది. బీసీల గళం వినిపించాల్సిన సమయం వచ్చింది. ఎన్నికల్లో వెనుకబడిన వర్గాల అభ్యర్థులకు అండగా ఉండాల్సిన అవసరం ఎంతో ఉన్నది. కేసీఆర్ బీసీ వర్గానికి చెందిన కాసానికి బీఆర్ఎస్ టికెట్ ఇచ్చి ఆ వర్గాలపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు.

– అంజయ్యగౌడ్, రావులపల్లి, మర్పల్లి

కాసానిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

బీఆర్ఎస్ అభ్యర్థి, బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం. జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలకు ఎంపీ ఎన్నికల్లో కేసీఆర్ 50 శాతం సీట్లు కేటాయించడం సంతోషకరం. కాంగ్రెస్, బీజేపీలు బీసీలను చిన్నచూపు చూస్తున్నాయి. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాపై మంచి అనుభవం ఉన్న కాసానిని చేవెళ్ల ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది.

– నక్క శ్రీనివాస్‌గౌడ్, బీసీనేత, షాబాద్

బీసీల సత్తా ఏంటో చూపెట్టాలి

చేవెళ్ల గడ్డపై బీసీల సత్తా ఏంటో చూపెట్టాలి. గత 40 ఏండ్లుగా బీసీల సమస్యలపై పోరాటం చేస్తూ, 96 కులాలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన ఘనత కాసాని జ్ఞానేశ్వర్‌కే దక్కుతుంది. అలాంటి నాయకుడిని చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా ప్రకటించిన కేసీఆర్‌కు ధన్యవాదాలు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో 50 శాతం మంది బీసీ ఓటర్లే ఉన్నారు.

– గాదం సత్తయ్య, బీసీ నాయకుడు, షాబాద్

కాసానికే మా ఓటు

బడుగు వర్గాల నేత, మాజీ సీఎం బలపర్చిన కాసాని జ్ఞానేశ్వర్ గారికే మా ఓటు. ఈ ప్రాంత ప్రజల బాగోగులు తెలిసిన నేత, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గెలవడం ఖాయం. గతంలో ఈ పార్టీపై గెలిచిన నేత మరో పార్టీకి వెళ్లడం దురదృష్టకరం. ఆయన రాజకీయానికి నూకలు చెల్లినట్టే.. మాజీ సీఎం కేసీఆర్‌కు ఉన్న పట్టుదల మన రాష్ట్ర అభివృద్ధిలో ఎవ్వరికీ లేదు.

– రంగారెడ్డి, ప్రేమావతిపేట, రాజేంద్రనగర్ నియోజకవర్గం

మళ్లీ బీఆర్ఎస్ రావాలి

తెలంగాణ బాధలు తీరాలంటే మళ్లీ బీఆర్ఎస్ రావాలి. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులే గెలుస్తారు. కాంగ్రెస్ ఇచ్చిన ఏ హామీలూ సక్రమంగా అమలులో లేవు, ప్రస్తుతం అంతా గడ్డు కాలం వచ్చేసింది. సీఎం రేవంత్‌రెడ్డికి పాలించే సత్తా లేదు, ఓట్ల కోసం ఆయన ఊర్లలో మాయమాటలు చెబుతున్నారు. అయినా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు.

– దస్తగిరి, గుత్తేదార్, శాస్త్రీపురం, రాజేంద్రనగర్ నియోజకవర్గం

బీసీలు ఏకతాటిపైకి వచ్చి.. కాసానిని గెలిపించుకుందాం

ఈ ఎలక్షన్‌లో బీఆర్ఎస్ బలపరచిన బీసీల ముద్దు బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌కు ఓటు వేసి భారీ మెజార్టీ అందించి బీసీల సత్తా చాటుతాం. బీసీలు ఏకం కావాల్సిన సమయం వచ్చింది. బీసీ అభ్యర్థిని గెలిపించుకుంటేనే బీసీలకు న్యాయం జరుగుతుంది. బీసీలు ఏకమై అగ్రవర్ణాల రాజకీయ నాయకులను గతంలో గెలిపించుకుంటే వారి వల్ల బీసీలకు ఎలాంటి లాభం జరుగలేదు.

– మల్లేశం, మాజీ సర్పంచ్, హాజీపూర్, యాలాల మండలం

బీసీల ఐక్యత చూపించాల్సిన సమయం ఆసన్నమైంది

తెలంగాణవ్యాప్తంగా 6 సీట్లలో బీసీలకు బీఆర్ఎస్ అవకాశం కల్పించింది. పార్టీలకతీతంగా బీసీలందరూ ఏకమై చేవెళ్లలో గెలుపు బావుటా ఎగురవేసి కాసాని జ్ఞానేశ్వర్‌ను పార్లమెంటుకు పంపుదాం. కాసానిని గెలిపించుకుంటేనే బీసీల్లోని అన్ని కులాలకు సముచిత న్యాయం జరుగుతుంది. బీసీల సత్తా చూపిస్తాం. చేవెళ్ల గడ్డపై బీసీల ఐక్యత చాటుతాం.

– తిరుపతి ముదిరాజ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు, యాలాల మండలం

ఎంపీ ఎన్నికల్లో కాసానికి పట్టం

బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్‌కు పట్టం కడుతాం. మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందాయి. ప్రస్తుత ప్రభుత్వం రైతులకు కనీసం రైతు బంధును కూడా వేయలేకపోతున్నది. రైతులకు అన్ని విధాలుగా లాభం చేకూర్చే బీఆర్ఎస్ పార్టీకే మా మద్దతు ఉంటుంది. కాసానిని ఎంపీగా గెలిపించుకుంటాం.

– బుచ్చయ్య, జేపీసీ కో కన్వీనర్, కులకచర్ల మండలం

బీఆర్ఎస్‌తోనే దళితులకు న్యాయం

బీఆర్ఎస్‌తోనే దళితులకు న్యాయం జరుగుతుంది. దళితులకు అన్ని విధాలుగా లాభం చేకూర్చేందుకు గత ప్రభుత్వం రైతు బంధు, దళిత బంధు వంటి మంచి పథకాలను ప్రవేశపెట్టింది. కాని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రైతు బంధు, దళిత బంధు రెండు కూడా బందు అయ్యాయి. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీచేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్‌కు పట్టం కడుతాం.

– వెంకటయ్య, దళిత యువశక్తి యువజన సంఘం మాజీ అధక్షుడు, కులకచర్ల

బీసీలు ఓట్లు కాసే చెట్లు కాకూడదు

బీసీలు ఓట్లు కాసే చెట్లు కాకూడదు. మన ఓట్లు మనమే వేసుకుందాం. చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించుకుందాం. బీసీ ఉద్యమ నేతకు బాసటగా నిలబడుదాం. బడుగు బలహీన వర్గాలను ఏకం చేద్దాం. పార్లమెంట్‌లో బడుగుల గళం వినిపించాలంటే కాసానిని గెలిపించుకుందాం. బీసీలకు అవకాశాలు రావడం అరుదు.

– జమాల్పూర్, అరె కటిక సంఘం రాష్ట్ర సలహాదారు

కాసాని గెలుపునకు కృషి చేద్దాం

చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో ఉన్న ప్రతి బీసీ ఇంటి గడపను తడుదాం. ఓటర్‌కు దండం పెట్టి బీసీకి ఓట్లు వేద్దామని కంకణబద్ధులమై పనిచేద్దాం. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుందాం. కాంగ్రెస్, బీజేపీలు బీసీలను విస్మరించారు. వారికి బుద్ధి చెప్పాలంటే కాసానిని గెలిపించుకోవడం ముఖ్యం. అందరం ఒక్కటై చేవెళ్ల పార్లమెంట్ నుంచి బీసీ రాజ్యాధికార బావుటా ఎగురవేద్దాం.

– జహంగీర్‌జీ, అరె కటిక సంఘం ఉపాధ్యక్షుడు

బీసీల గొంతుక పార్లమెంట్‌లో వినిపిద్దాం

బీసీల పక్షాన పోరాడే నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించి, పార్లమెంట్‌లో బీసీల గొంతుకను వినిపిద్దాం. స్వార్థ రాజకీయాలతో తమ ప్రయోజనాలను చూసుకునే కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులకు బుద్ధి చెప్పేలా అన్ని వర్గాల ప్రజలు ఏకమై బీఆర్ఎస్‌ను గెలిపించాలి. కాసాని గెలుపుతో బీసీల ప్రాధాన్యత పెరుగుతుంది.

– ఉప్పటూరి మధుకుమార్, చందానగర్

కాసాని గెలుపు ఖాయం

బూటకపు హామీలతో గెలిచిన కాంగ్రెస్‌ను ఖతం పట్టించేందుకు అన్ని వర్గాల ప్రజలు ఒక్కటవ్వాలి. బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థుల గెలుపు ఖాయం. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఏండ్లుగా పోరాడుతున్న కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిద్దాం. కేసీఆర్‌కు కానుకగా అందిద్దాం.

– కోటా సతీష్, చందానగర్

బీఆర్ఎస్ గుర్తుపై గెలిచిన 'దానం'...
కాంగ్రెస్‌కు ఓట్లు అడుగుతారా?

● దానం నాగేందర్‌ను చూసి ప్రజలు నవ్వుతున్నారు ● బీఆర్ఎస్ రాష్ట్రనేత ఎంఎన్ శ్రీనివాస్

బంజారాహిల్స్, మే 2: బీఆర్ఎస్ గుర్తుపై ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్ కాంగ్రెస్ తరపున ఎంపీ అభ్యర్థిగా వచ్చి ఓట్లు అడుగుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని బీఆర్ఎస్ రాష్ట్రనేత, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి ఎంఎన్ శ్రీనివాస్ అన్నారు. గురువారం బంజారాహిల్స్ రోడ్ నం.12లో నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి నివాసంలో పార్టీ సమన్వయకర్తలు, ముఖ్యనాయకుల సమావేశంలో ఎంఎన్ శ్రీనివాస్ మాట్లాడారు. పూటకో పార్టీ మార్చే నేతలకు బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. తన స్వార్థం కోసం పార్టీ మారిన దానం నాగేందర్ ఒకవైపు, నిరంతరం ప్రజల్లో ఉండే ప్రజా నాయకుడు పద్మారావుగౌడ్ మరోవైపు ఉన్నారని పేర్కొన్నారు. కేంద్రమంత్రిగా ఉండి కూడా నియోజకవర్గానికి ఒక్క పైసా ఇవ్వని కిషన్‌రెడ్డికి ఓటేస్తే ఉపయోగం లేదన్నారు. తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్నివర్గాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అనేక రకాలైన తప్పుడు మాటలు మాట్లాడితే ఎలాంటి చర్యలు తీసుకోని ఎన్నికల సంఘం, బీఆర్ఎస్ అధినేతపై రెండ్రోజుల నిషేధం విధించడం దారుణమని అన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈనెల 7న రోడ్‌షో నిర్వహించనున్నారని, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి, కె.విప్లవ్‌కుమార్, మన్నె కవితారెడ్డి, ఆశిశ్‌యాదవ్, రాంచందర్, జలాలుద్దీన్, రావుల విజయ్, సారంగపాణి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్రనేత ఎంఎన్ శ్రీనివాస్, మన్నె గోవర్ధన్‌రెడ్డి, విప్లవ్‌కుమార్

కాసానికి మద్దతుగా ప్రచారం

బండ్లగూడ, మే 2: రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పర్‌పల్లిలో ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. కార్యక్రమంలో ప్రీతంరాజ్, పీర్లపల్లి యాదమ్మ యాదవ్, నవీన్, సాయి, నరేందర్, సుబ్బారావు, జీవనదాస్, ముజమిల్ అహ్మద్, సుల్తానా, మంజుల, సుజాత, ఉమ, సుమలత తదితరులు పాల్గొన్నారు.

ఉప్పర్‌పల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు ధర్మారెడ్డి

పద్మారావుగౌడ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న మన్నె గోవర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు - బంజారాహిల్స్



ఓల్డ్ సీఐబీ క్వార్టర్స్‌లో ప్రచారం నిర్వహిస్తున్న మన్నె గోవర్ధన్‌రెడ్డి - ఖైరతాబాద్

ఫిలింనగర్‌లో బీఆర్ఎస్ ప్రచారం

ఫిలింనగర్‌లో పద్మారావుగౌడ్‌కు మద్దతుగా కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ ప్రచారం

బంజారాహిల్స్: సికింద్రాబాద్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు మద్దతుగా ఖైరతాబాద్‌లోని అన్ని డివిజన్లలో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ ఆధ్వర్యంలో గురువారం ఫిలింనగర్‌లోని బండారు బాల్‌రెడ్డినగర్ బస్తీలో ప్రచారం నిర్వహించారు. బంజారాహిల్స్ డివిజన్ పరిధిలోని ప్రేమ్‌నగర్, ఎన్‌బీటీనగర్, ఉదయ్‌నగర్ ప్రాంతాల్లో బీఆర్ఎస్ నాయకులు, బూత్ కమిటీ సభ్యులు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.

సోమాజిగూడలో ప్రచారం

ప్రచారం నిర్వహిస్తున్న అహ్మద్

ఖైరతాబాద్, మే 2: సికింద్రాబాద్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌ను అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలంటూ బీఆర్ఎస్ సోమాజిగూడ డివిజన్ అధ్యక్షుడు ఎస్‌కే అహ్మద్ నేతృత్వంలో బీఎస్‌ముక్తా, ఎంఎస్‌ముక్తాలో బీఆర్ఎస్ శ్రేణులు గడపగడపకు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సయ్యద్, యాసిన్, ఇర్ఫాన్, బాబా పాల్గొన్నారు.

ఓటుహక్కుపై అవగాహన ర్యాలీ

ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

బండ్లగూడ, మే 2: రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ప్రతి ఓటరు తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని లార్డ్స్ కళాశాల విద్యార్థులు అవగాహన ర్యాలీని నిర్వహించారు. బండ్లగూడలో కళాశాలలో మొదటి సారి ఓటుహక్కు వినియోగించుకోనున్న విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. హిమయాత్‌సాగర్, దర్గాఖలీజ్‌ఖాన్, బండ్లగూడ ప్రాంతాల్లో పర్యటించి ఓటర్లకు అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల డీన్ శశికిరణ్ విద్యార్థులకు బ్యాలెట్‌పై గుర్తులు చూపించి ఓటు వేసే విధానం గురించి తెలిపారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

ఓటు హక్కుపై కార్మికులకు అవగాహన కల్పిస్తున్న స్వీప్ నోడల్ ఆఫీసర్ శరత్‌చంద్ర

మైలార్‌దేవ్‌పల్లి, మే 2: ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రతిఒక్కరూ తెలుసుకొని ఓటును సక్రమంగా వినియోగించుకోవాలని సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యూకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్(స్వీప్) నోడల్ ఆఫీసర్, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి.శరత్‌చంద్ర సూచించారు. లోక్‌సభ ఎలక్షన్-2024 స్వీప్ కార్యక్రమంలో భాగంగా 'ఐ ఓట్ ఫర్ స్యూర్' థీమ్‌తో గురువారం గగన్‌పహాడ్‌లోని ప్రయాగ్ కన్స్యూమర్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ చాక్లేట్ కంపెనీలో కార్మికులకు ఓటు హక్కుపై అవగాహన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన ఓటును సరైన పద్ధతిలో వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేశ్, ప్లాంట్ ఇన్‌చార్జి వెంకటేశ్వర్‌రావు, డిప్యూటీ మేనేజర్ ఫైసల్, ఎం.యాదగిరి, మేనేజర్ ప్రొడక్షన్ ఎం.కిరణ్‌సింగ్, హెచ్‌ఆర్ మేనేజర్ కె.మునిబాబు, సేఫ్టీ ఇన్‌చార్జి జె.కృష్ణ, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

ఎరుకులకు సరైన ప్రాతినిధ్యం కల్పించాలి

ఖైరతాబాద్, మే 2: ఎరుకలకు రాజకీయ రంగంలో సరైన ప్రాతినిధ్యం కల్పించాలని తెలంగాణ ఎరుకుల సంఘం అధ్యక్షుడు కూతాడి కుమార్ అన్నారు. ఈనెల 6న యాప్రాల్ నిర్వహించే ఏకల్య ఆత్మగౌరవ సమ్మేళన సభ పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో వెంకటేశ్, సమ్మయ్య, లింగయ్య, కృష్ణ, కార్తీక్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం అధ్యక్షుడు కుమార్, తదితరులు

ఎన్నికల కార్యాలయం ప్రారంభం

హిమాయత్‌నగర్‌లో ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న దానం

హిమాయత్‌నగర్, మే 2: సికింద్రాబాద్ లోక్‌సభ ఎన్నికల కార్యాలయాన్ని గురువారం హిమాయత్‌నగర్‌లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్యే దానం నాగేందర్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. కాంగ్రెస్ గెలుపు ఖాయమని అన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్‌రెడ్డి, హిమాయత్‌నగర్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మి, నాయకులు జి.రామన్‌గౌడ్, మహేశ్ పాల్గొన్నారు.

చేవెళ్ల గడ్డపై హ్యాట్రిక్ ఖాయం

- బీఆర్ఎస్ విజయమే లక్ష్యంగా..
- కాసానికి మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణుల ముమ్మర ప్రచారం
- ఇంటింటికీ తిరిగి ఓటు అభ్యర్థిస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు

అత్తాపూర్, మే 2: చేవెళ్ల లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ విజయం ఖాయం అని అత్తాపూర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వనం శ్రీరాంరెడ్డి అన్నారు. గురువారం డివిజన్ పరిధిలో పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని అత్తాపూర్ గ్రామం, భరత్‌నగర్‌లలో ఓటర్లను కలిసి కోరారు. శ్రీరాంరెడ్డి మాట్లాడుతూ.. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో చేవెళ్ల ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు చేవెళ్ల గడ్డపై బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధిస్తుందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో డివిజన్‌లో పెద్ద ఎత్తున్న ప్రచారం నిర్వహించి పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సుభాష్‌రెడ్డి, చిత్తారి, లక్ష్మన్, యాదగిరి, చిన్న, నరేందర్, రాముయాదవ్, నరేందర్‌రెడ్డి, జైహింద్‌రెడ్డి, శివకుమార్, శంకర్, భరత్ సారంగి, నర్సింగ్ రావు, శ్రీను, కాంతమ్మ, కల్పన, రాద తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే సంక్షేమం..

మైలార్‌దేవ్‌పల్లి: అన్నివర్గాల సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని మైలార్‌దేవ్‌పల్లి బీఆర్ఎస్ అధ్యక్షుడు టి.ప్రేమ్‌గౌడ్ అన్నారు. చేవెళ్ల లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌కు మద్దతుగా డివిజన్ పరిధిలోని లక్ష్మిగూడ, రాజీవ్‌గృహకల్పలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమంపై కరపత్రాలను పంపిణీ చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి కాసానిని గెలిపించాలని కోరారు. ప్రేమ్‌గౌడ్ మాట్లాడుతూ.. నిరంతరం ప్రజల్లో ఉండే నాయకుడికి ఓటు వేసి గెలిపించాలన్నారు. చేవెళ్ల గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాఘవేందర్, రాముయాదవ్, రాముగౌడ్, వజ్రమ్మ, రఘుయాదవ్, ఖలీల్, నర్సింగ్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మణికొండలో ప్రచార హోరు..

మణికొండ: రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా కష్టపడి పని చేయాలని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ మల్లేశ్ అన్నారు. చేవెళ్ల లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా మణికొండలో పలు కాలనీల్లో ప్రచారాన్ని నిర్వహించారు. బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌కు ఓటు వేసి ఆశీర్వదించి లోక్‌సభకు పంపాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు బుద్దోల్ శ్రీరాములు, కౌన్సిలర్లు ఆలస్యం నవీన్‌కుమార్, బుద్దోల్ కావ్యశ్రీరాములు, శైలజవినోద్, మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి, మైనార్టీ నాయకులు బషీర్, సీనియర్ నాయకులు కుంబగల్ల ధనరాజ్, జైరాజ్, అందె లక్ష్మణ్‌రావు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

అత్తాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి..

శంషాబాద్ రూరల్: బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని శంషాబాద్ ఎంపీపీజయమ్మ, జడ్పీటీసీ తన్విరాజు, మండల పార్టీ అధ్యక్షుడు కె.చంద్రారెడ్డిలు తెలిపారు. గురువారం చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు మద్దతుగా కవ్వగూడ, చౌదర్‌గూడ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చారని అన్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజులకే రాష్ట్రాన్ని ఏడారిగా మార్చారని విమర్శించారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ బుర్కుంట సతీశ్, జిల్లా నాయకుడు నీరటి రాజుముదిరాజ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మోహన్‌రావు, ఉపాధ్యాక్షుడు శ్రీకాంత్